
సూర్య

www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 30 జులై 2025 పేజీలు 8







# మొగలులు దురాక్రమణ దారులా..?

జాగ్రఫీ ★ జనరల్ సైన్స్ ★ విద్యా, ఉద్యోగ సమాచారం




పాలిటీ

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



ఎకానమి



వీక్లీ రౌండప్

సూర్య

బుధవారం | జులై 30 | 2025

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

# మొగలులు దురాక్రమణ దారులా...?

**ఎన్నడూ లేని విధంగా ఈ రోజున మొగలుల పాత్యాంశం వివాదాస్పదమవుతోంది. దీనికి కారణాలు రెండు. ఒకటి మొగలులు విదేశీయులు, రెండు దురాక్రమణ దారులు అన్న విషయం. మనదేశాన్ని మొగలులు 350 సంవత్సరాలకి పైగా పాలించారు. ఇహ వీరి పాలన వల్ల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో పలు మార్పులు సంభవించాయి. అయితే మొదటిగా మొగలులు విదేశీయులు అన్న వాదం చూద్దాము. కొద్దిగా చరిత్ర మూలల నుండి వద్దాం.**


భూమి అనేది ఒక గ్రహం. ఈ గ్రహం పైన ఆదిమానవుడు ఆఫ్రికా ఖండంలో ఉదయించాడు. అక్కడనుండి మనిషి అనేక ఖండాలకు సంవత్సరాల తరబడి ప్రయాణం చేసి విస్తరించాడు. ఇలా మన దేశానికి వలస వచ్చిన ఆదిమానవుడు కాల గమనంలో స్థిర వ్యవసాయం, పశుపోషణ, సముద్ర వ్యాపారం, పత్తి పండించడం, అమ్మ తల్లిని, శివుడిని కొలవడం జరిగినది. వీరు ద్రవిడులుగా పిలవబడి నారు. ప్రపంచంలో మొట్టమొదటి పట్టణ నాగరి కలైన సింధు నాగరికత నిర్మాతలు ద్రవిడులే. మన ద్రవిడులకు ఆఫ్రికా ప్రాంతాల నుండి వచ్చిన మూలాలున్నాయి కనుక మనదేశానికి మూల వాసులు ద్రవిడులు. తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ, తుళు భాషలు మాట్లాడుతున్న దక్షిణ భారతీయులే ద్రవిడులు.

ద్రవిడుల అనంతరం మధ్యాసియా ముఖ్యంగా ఇరాన్ లేదా పర్షియా నుండి ఆర్యులు (మాక్స్‌ముల్లర్ సిద్దాంతం) వచ్చారు. ఈ సిద్ధాంతాన్ని ప్రాచీన భోగజ్ కోయీ శాసనం చెపుతుంది. వివిధ ఆర్యగణాల మధ్య పచ్చిక బయళ్ళ కొరకు జరిగిన దశరాజు గణ యుద్ధాన్ని ఆపడానికి బ్రహ్మదేవుడు హిటైట్, మిటాన్ని భాషల్లో భోగజ్ కోయీ శాసనం వేయడం జరిగినది. తదనంతరము ఆర్యులు తొలివేద, మలివేద పేరిట విస్తరించి జనపదాలకి శ్రీకారం చుట్టారు. క్రమేపీ ఆర్యులు శ్రీరామ చంద్రుడిని కొలవడం, యజ్ఞాలకి ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. ఆర్యులు వచ్చిన మధ్య ఆసియా నుండే చాలా సంవత్సరాల తరువాత కుతుబ్‌షాహీలు వచ్చి గోల్కొండలో రాజ్యం పెట్టారు. (1512–18)దీనిని బట్టి ఆర్యుల, కుతుబ్‌షాహీల మూలం, కుదురు ఒక్కటే. ఆర్యుల తరువాత పర్షియన్లు వచ్చారు. వీరు వాయువ్య ప్రాంతాలను (సింధ్, పంజాబ్, కాందహార్, హీరట్) ఏలారు. మనకి ఖరోష్టి లిపిని ఇచ్చారు. ఈ లిపిని అశోకుడు అక్కడక్కడ తన శాసనాల్లో ఉపయోగించటం జరిగినది.

తదుపరి అలెగ్జాండర్ గ్రీస్ దేశం నుండి మన దేశంపై మెరుపుదాడి చేసాడు. భయంకర రక్తపాతం జరిగింది. తను వెళుతూ నాటక కళ (యవనిక), గాంధారకళ, (బుద్దుడుని మొట్టమొ దటగా విగ్రహాల రూపంలో చెక్కిన కళ). సరైన కాల క్రమణ తేదీ 326 బిసిని అందించాడు. తదనంతరం రోమ్ దేశానికి మనకి వర్తక వ్యాపా రాలు బలంగా జరిగాయి. (శాతవాహన, మౌర్య, గుప్త). అనంతరం యూచీ తెగకు చెందిన చైనీయులయిన కుషాణులు వచ్చారు. మనదేశంలో శక సంవత్సరం అందించినది కనిష్కుడే. మన దేశ సార్వభౌమాధికారం కాపాడటానికి చైనీయుల సిల్క్ రూట్‌ని ఆక్రమించిన రాజు కూడా కనిష్కుడే. ఇతను చైనీయుడైనప్పటికినీ మన దేశాన్ని ప్రేమించి మన మట్టిలో కలిసిపోయాడు.

అనంతరం అరబ్బులు మధ్య ఆసియా నుండి వచ్చారు. మహ్మద్ బిన్ ఖాసీం 712లో మనదేశంపై దండయాత్ర చేసి ముస్లింలు కానివారిపై మొదటిగా సింధ్ ప్రాంత రాజధాని అరోమా పై జిజియా పన్ను వేశాడు. అనంతరం వచ్చిన ముస్లింలు తమ ముస్లింలపై ఖరజ్, జకాత్ పన్నులు వేసారు. ఘజని 17 సార్లు చేసిన దండయాత్రల్లో మనకి చాలా నష్టం జరిగింది. అయితే ఘజనీ దండయాత్రల్లో రెండు ముస్లిం రాజ్యాలు కూడా ఉన్నాయి. తదుపరి ఘోరీ అఫ్ఘనిస్తాన్ లోని ఘోరీ ప్రాంతం నుండి వచ్చాడు.

**ద్రవిడులు,ఆర్యులు, కుషాణులు, అరబ్బులు, ఢిల్లీ సుల్తానులు, మొగలులు వివిధ ప్రాంతాల నుండి మన దేశానికి వచ్చారు. వీరందరూ మన దేశంలో స్థిరపడి మన కల్చర్‌లో కలిసిపోయారు. మన మట్టిలో మాజిక్ ఏంటో తెలుసా, ఎవరెక్కడి నుండి వచ్చినా మన దేశాన్నే తమ దేశంగా మార్చుకోవటం. భిన్నత్వంలో ఏకత్వం...ఇదేమన గొప్పతనం. ఔరంగజేబు మన దేశాన్ని ఇస్లాం దేశంగా మార్చాలని అనేక సంస్కరణలు తెచ్చాడు. చివరకు అదే మొగల్ సామ్రాజ్య పతనానికి ప్రధాన కారణం అయింది. పాలకులు ప్రజా కంటకులయినపుడు ప్రజలే తిరగబడి కులమతాల కతీతంగా బుద్ధి చెప్పారనేది మనం గమనించాలి.**




ఇండియాలో ఇతనే ఇస్లాం రాజ్యం పెట్టాడు. ఇతని సేనాని కుతుబుద్దిన్ ఐబక్ ఢిల్లీ సుల్తానుల రాజ్యానికి మూలపురుషుడు. ఈ ఢిల్లీ సుల్తానుల రాజ్యం 1206 నుండి 1526 వరకు సాగింది. ఇందులో అల్లాఉద్దీన్ ఖిల్జీ, రాజ్య సైన్య నిర్వహణ నిమిత్తం జిజియా, ఖరజ్, జకాత్, ఘరీ, చరి లాంటి పన్నులు వేసాడు. ఇతనే మనదేశంలో రైతు బజార్లకి ఆద్యుడు. బ్లాక్ మార్కెట్ దారులను లాంతరు స్తంభాలకు కట్టి ఉరి తీసేవాడు. అలానే సతీ సహగమనాన్ని నిషేధించాడు. ఇక మహ్మద్ బీన్ తుగ్లక్‌కి పిచ్చి అనే పేరు పడినప్పటికీ అతను తన ఆస్థానంలో దీపావళి, దసరా పండుగలు నిర్వహించాడు. ప్రతిభ ఆధారంగా హిందువులకి ముస్లింలకి సమానంగా ఉద్యోగాలు ఇచ్చాడు. ఫిరోజ్‌షా తుగ్లక్ తల్లి బీబీనైలా రాజపుత్ర వనిత.

ఇక మన టాపిక్ మొగలులు. మొగలులు మన ఇండియా మ్యాప్ వెనుక ఉన్న ఎడారి దేశం మంగోలియా నుండి వచ్చారు. బాబర్ మొదలుకొని చివరి మొగల్ చక్రవర్తి రెండో బహదూర్ షా వరకు అనేక మంది మొగలులు పాలించారు. వీరిలో జహంగీర్ తల్లి జోద్‌భాయి ఒక రాజపుత్ర వనిత. రాజపుత్ర అంబర్ సంస్థానపు రాజు బీహారీమల్ బిడ్డ. రాజపుత్ర, మొగల్ స్నేహానికి గుర్తుగా అక్బం జోధబాయి పెండ్లి జరిగింది. సలీం (జహంగీరు) జన్మించాడు. అలానే షాజహాన్ తల్లి జగత్ గో సైన్ మార్వార్ రాజా ఉదయ్‌సింగ్ బిడ్డ. అంటే ఇద్దరు మొగల్ రాజులుకి తల్లి తరుపు తాతయ్యలు రాజపుత్రులు. ఇక ఔరంగజేబు దారుల్ హర్బన్‌గా ఉన్న మన దేశాన్ని ఇస్లాం దేశంగా మార్చాలని అనేక సంస్కరణలు తెచ్చాడు. అవి దేశంలోని మెజార్టీ ప్రజలను బాధపెట్టాయి. ఫలితంగా మహా రాష్ట్రులు, రాజపుత్రులు, శిక్కులు, జాట్‌లు, సత్నామీలు, అహోంలు తిరుగుబాటు చేసారు. చివరకు మత కారణం వల్ల మొగల్ సామ్రాజ్యం పతనం అయింది.

ఏ యుగానికాయుగం పాలకులు ప్రజా కంటకులయినపుడు ప్రజలే తిరగబడి కులమతాల కతీతంగా బుద్ధి చెప్పారు. ఉదాహరణకు మహ్మద్ బీన్ తుగ్లక్ సంస్కరణలు, రాజ్యంలో ఆర్థిక అరాచకం సృష్టించగా, తట్టుకోలేక ధాగీ (గుజరాతి) అనే సామాన్యుడు ధట్టా వద్ద తుగ్లక్‌ను హత్య చేసి చంపేసాడు. గుండెల్లో పెట్టుకొని పాలించిన వారిని కులమత ప్రాంతాలకతీతంగా గుడి కట్టుకొని మరీ మన ప్రజలు సపోర్ట్ చేసారు. ఔరంగజేబుకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలే, 1857 సిపాయిల తిరుగుబాటులో అదే మొగల్ రెండో బహదూర్ షాను తమ నాయకుడిగా మీరట్‌లో డిక్లేర్ చేసి ఢిల్లీకు బయలు దేరారు. అప్పటికే నిస్సత్తువగా, నీరసంగా, లేచి నిలబడలేని స్థితిలో వయో భారంతో కుంగిపోయి ఉన్న చివరి మొగల్ బహదూర్ షా ఎర్రకోట వదిలి సంతోషంగా సిపాయి తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. తన భార్య జీనత్ మహల్ వద్దని చెప్పినా వినకుండా!

చివరికి సిపాయిల తిరుగుబాటు విఫలం అయింది. బహదూర్ షాను, జీనత్‌ను బ్రిటీషర్స్ బర్మా జైలు రంగూన్‌లో బంధించారు. అక్కడే తాను జాఫర్ అనే కలం పేరిట భారతదేశంపై ప్రేమతో అనేక కవిత్వాలు రాసి చనిపోయాడు. మచ్చుకి ఒక కవిత్వం చూడండి.

**"ఈ పాడు దేశంలో (రంగూన్) నా మనస్సు స్థిర పడడం లేదు. నేనెంతటి దురదృష్ట వంతుడిని, నా మాతృదేశం (మదర్ లాండ్) భారతదేశంలో నాకు సమాధి కొరకు రెండు గజాల భూమి కూడా దొరకలేదు"**

అని వాపోయాడట బహదూర్ షా.

ఒక్కటి నిజం, ముస్లింలు భారతదేశంలో కట్టినన్ని కట్టడాలు ప్రపంచంలోని ఏ ముస్లీం దేశంలోనూ నిర్మించలేదు. ఇక్కడే పుట్టారు, ఇక్కడే పాలించారు, ఇక్కడి మట్టిలో జీర్ణం అయిపోయారు. మన మట్టిలో మాజిక్ ఏంటో తెలుసా, ఎవరెక్కడి నుండి వచ్చినా మన దేశాన్నే తమ దేశంగా భావించి స్వదేశీయులుగా మారిపోవటం, భారతీయ సంస్కృతి లో కలిసిపోవటం.

**బడిత ఉన్న వాడిదే బర్రె అని ఒకసామెత ఉంది. చరిత్రలో దురదృష్టం ఏమిటంటే విజేతలే చరిత్రను రాశారు. వారు పాలకులు కూడా అయి ఉంటారు.** ఒకరకంగా ముస్లీంలు మన దేశాన్ని వేయి సంవత్సరాలు పాలించారు. తప్పులు చేసిన రాజులకి అప్పటికానాడే ప్రజలు శిక్షలు కూడా వేసేసారు. చరిత్ర మంచి–చెడు రెండింటినీ సమానంగా మోసుకుపోతుంటుంది. చెడుని వదిలి మంచిని ముందుకు తీసుకెళ్ళటం మానవ జాతి లక్షణం.


మొగలులు దురాక్రమణ దారులా? విదేశీయులా? అన్న వర్షన్ వచ్చినపుడు మనం వంశాలన్నింటికీ చెడును ఆపాదించకూడదు. పొరుగు దేశాలు (పాకిస్తాన్, చైనా) మనలను చూసి ఈర్ష్యతో చస్తున్నాయి. 'భిన్న జాతులు, భిన్న కులాలు, భిన్న మతాలున్న భారతదేశం ఏ విధంగా కలిసి మెలిసి ఉండగలుగు తుందనేది వారి ఈర్ష్యకు కారణం. ఇదేమన గొప్పతనం. భిన్నత్వంలో ఏకత్వం. ఇదే ఏకత్వం, ఐకమత్యం మొన్నటి పహల్‌గావ్ ఘటనలో కూడా చూపగలిగాం. దీంతో శత్రుదేశం తోక ముడిచింది. అలాంటిది అంతరంగికంగా మనమే బలహీనమయితే, పొరపొచ్చాలు తెచ్చుకుంటే శత్రువు దూరటానికి స్థానం ఉండదా?

ద్రవిడులు ఆఫ్రికా తదితర ప్రాంతాల నుండి, ఆర్యులు పర్షియా నుండి, కుషాణులు చైనా నుండి, అరబ్బులు అరబ్ దేశాల నుండి ఢిల్లీ సుల్తానులు టర్కీ, పర్షియా, ఆఫ్ఘన్‌ల నుండి, మొగలులు మంగోలియా నుండి, ఆంగ్లేయులు బ్రిటన్ నుండి మన దేశానికి వచ్చారు. వీరందరూ (ఆంగ్లేయులు తప్ప) మన దేశంలో స్థిరపడి మన కల్చర్‌లో కలిసిపోయారు. వీరిలో ఎవరినీ మనం ఆక్రమణ దారులు లేదా దురాక్రమణ దారులు అనలేం. చెంఘిజ్‌ఖాన్, తైమూర్, నాదిర్షా, అహ్మద్‌షా అబ్దాలీలలను దురాక్రయణదారులు అనగలం. ఎందుకంటే నాదిర్షా మన నెమలి సింహా సనాన్ని, కొల్లూరు కోహినూర్ వజ్రాన్ని ఎత్తుకొని పోయాడు. చెంఘిజ్‌ఖాన్, తైమూర్, అహ్మద్‌షా అబ్దాలీల దాడుల వల్ల మన దేశం చాలా నష్టపోయింది.అయితే ఇరాన్ (పర్షియా)తో జరిగిన యుద్దాల్లో కోహినూర్ వజ్రాన్ని మన రంజిత్‌సింగ్ తిరిగి మనదేశానికి తీసుకు వచ్చాడు. కానీ ఇతని నుండి ఆంగ్లోసిక్ యుద్ధం తర్వాత రంజిత్ సింగ్ వారసుడు దిలీప్ సింగ్ నుంచీ 1849లో ఆంగ్లేయులు కోహినూర్ వజ్రమును లండన్‌కు తీసుకెళ్లారు. చరిత్రను మార్చలేము. చరిత్ర మనం పుట్టక ముందే చెప్పబడింది. మనం చేయవలసిందెల్లా దాని నుండి గుణపాఠాలు నేర్చుకోవటం, జాగ్రత్త పడడం. కాలగమనంలో ప్రతి దశలో దేశాన్ని విడగొట్టాలన్న శక్తులు, ఎన్నిసార్లు విజృంభించినా భారతావని ఐకమత్యంతో, దేశభక్తితో ఎదిరించి నిలిచింది, నిలుస్తుంది. ఇది గాంధీజీ, అంబేద్కర్‌లు నమ్మిన సిద్ధాంతం. నేను చనిపోయేవరకు అంటాను.

**మేరా భారత్ మహాన్.**
**కభీ భీ జెండా ఊంఛా రహే హమారా! జైహింద్!!**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238




# భారతరాజ్యాంగ ప్రవేశిక
# భారత రాజ్యాంగం - ఆధారాలు

**భారత రాజ్యాంగ ప్రవేశిక :** భారత రాజ్యాంగం రాజ్యాంగ ప్రవేశికతో ప్రారంభ మవుతుంది .

- 1946 డిసెంబర్ 13న నెహ్రూ ప్రవేశపెట్టిన 'రాజ్యాంగ లక్ష్యాలు - ఆశయాల' తీర్మానానికి ప్రాతిపదిక గా చెప్పవచ్చు .
- ఆశయాల తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు 1947 జనవరి 22 వ తేదిన ఏకగ్రీవంగా ఆమోదించింది . ఈ రాజ్యాంగ ప్రవేశిక భావనను - అమెరికా నుండి గ్రహించారు.
- రాజ్యాంగ ప్రవేశికను రూపొందించడంలో - ఫ్రెంచి విప్లవం (1789) నుండి స్వేచ్ఛ - సమానత్వం-సౌభ్రాతృత్వం, రష్యా విప్లవం (1917) నుండి సాంఘిక, ఆర్థిక , రాజకీయ న్యాయము అనే అంశాల ద్వారా ప్రేరణ పొంది రూపొందించాము .
- ప్రవేశిక భారత ప్రజలమైన మేము అనే పదం ద్వారా ప్రారంభం అవుతుంది. దీనినే పీఠిక, అవతారిక 'preamble' అని కూడా అంటారు .
- ప్రవేశిక భారత దేశాన్ని " సర్వసత్తాక , సామ్యవాద, లౌకిక ,ప్రజాస్వామ్య గణతంత్ర," రాజ్యంగ పేర్కొంది.
- 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక లో సామ్యవాద, లౌకిక మరియు సమగ్రత అనే పదాలను చేర్చారు .

1. **సర్వసత్తాక / సార్వభౌమ రాజ్యం :** భారత దేశం బాహ్యంగాను, అంతరంగికంగాను తిరుగులేని అధికారంను కలిగి ఉంది. మన దేశం సర్వ స్వతంత్ర మైనది, ఎలాంటి విదేశీ జోక్యానికి గురికాదు, విదేశీ జోక్యాన్ని సహించదు.
2. **సామ్యవాద రాజ్యం :** ఈ పదాన్ని సోవియట్ యునియన్ నుండి స్వీకరించారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందు పరిచారు. సామ్యవాదం అంటే సమసమాజ స్థాపన , ప్రజల మధ్యన ఆర్థిక అంతరాలను తొలగించి ఆర్థిక న్యాయాన్ని ,సమానత్వాన్ని సాధించడం.
3. **లౌకిక తత్త్వం :** 1976 లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో పొందుపరిచారు. లౌకిక రాజ్యం అనగా 'మతప్రమేయం లేని రాజ్యం'. మత విషయంలో పౌరులకు స్వేచ్ఛ ఉంటుంది. మన రాజ్యానికి అధికారిక మతం అంటూ ఉండదు. అన్ని మతాలు సమానమే. SR బొమ్మై VS యునియన్ ఆఫ్ ఇండియా కేసులో (1994 ) లో సుప్రీంకోర్టు తీర్పు చెబుతూ లౌకిక తత్త్వం భారత రాజ్యంగా ప్రవేశిక మౌలిక లక్షణంగా పేర్కొంది.
4. **ప్రజాస్వామ్య రాజ్యం :** ప్రజాస్వామ్య రాజ్యం అనగా "ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల వలన ఏర్పడిన ప్రభుత్వం అని అర్థం. ఇందులో ప్రజలే పాలకులు , ప్రజలే పాలితులు.
   - అమెరికా మాజీ అధ్యక్షుడు - అబ్రహం లింకన్ ' By the people , for the people , of the people' అని నిర్వచించాడు.
   - నిర్ణీత వయస్సు కలిగిన వారు ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నుకొంటారు .
5. **గణతంత్ర రాజ్యం :** గణం అంటే ప్రజలు. తంత్రం అంటే పాలన అని అర్థం. గణతంత్ర రాజ్యం అనగా సర్వోన్నత అధికారం ప్రజలయందు కాని, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల యందు గాని ఉన్న రాజ్యాంగం. భారత దేశం రిపబ్లిక్ విధానము ను ఫ్రాన్స్ దేశం నుండి గ్రహించింది. 1950 జనవరి 26న మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించింది. భారత రాష్ట్రపతి ప్రజల చేత పరోక్షంగా నిర్ణీత కాలానికి ఎన్నికవుతారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. భారత రాజ్యాంగ ప్రవేశిక భావనను అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించాము.
II. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సార్వభౌమ అనే పదాన్ని ప్రవేశికలో చేర్చారు.
III. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఉన్న సామ్యవాద భావన సోవియట్ యూనియన్ నుండి వచ్చింది.

A. కేవలం I మరియు II
B. కేవలం I మరియు III
C. కేవలం II మరియు III
D. I, IIమరియు III

Ans: B
( II తప్పు సార్వభౌమ అనే పదం ప్రారంభం నుంచే ఉంది. 1976 సవరణలో సామ్యవాద, లౌకిక, సమగ్రత పదాలు చేర్చారు)

**2. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న "లౌకిక" భావన మత నిరపేక్షతకు సంకేతం.
II. లౌకికత భారత రాజ్యాంగంలోని ప్రాథమిక లక్షణం కాదు.
III. SR బొమ్మై కేసులో సుప్రీంకోర్టు లౌకికతను ప్రాథమిక లక్షణంగా పేర్కొంది.

A) కేవలం I మరియు III
B) కేవలం II మాత్రమే
C) కేవలం I మరియు II
D) పైవన్నీ సరైనవే

Ans: A
( II తప్పు - లౌకికత మౌలిక లక్షణమే)

**3. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. గణతంత్రం అంటే ప్రజలచే ఎన్నుకోబడే పాలక వ్యవస్థ.
II. భారత్ 1949 నవంబర్ 26న గణతంత్ర దేశంగా ప్రకటించబడింది.
III. గణతంత్ర భావనను ఫ్రాన్స్ దేశం నుండి స్వీకరించారు.




A) కేవలం I మరియు III
B) కేవలం II మరియు III
C) కేవలం I మాత్రమే
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( II తప్పు - భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా అవతరించింది)

**4. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశికలో పేర్కొన్న ప్రజాస్వామ్యం భావనకు అబ్రహాం లింకన్ నిర్వచనం ప్రాముఖ్యమైనది.
II. ప్రజాస్వామ్యం అనేది ప్రజలచే, ప్రజల కోసం, ప్రజలకోసమే ఉండే పాలన.
III. ప్రజాస్వామ్య రాజ్యంలో రాష్ట్రపతి వారసత్వాధికారిగా నియమించబడతారు.

A) కేవలం I మరియు II
B) కేవలం II మరియు III
C) కేవలం I మరియు III
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( III తప్పు - ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజల చేత ఎన్నుకోబడుతుంది, వారసత్వ పద్ధతి కాదు)

**5. కింద ఇచ్చిన వాక్యాలలో సరైనవి ఎంచుకోండి**

I. ప్రవేశిక పీఠిక అనే పదానికి సమానార్థకం.
II.ప్రవేశికన్యాయదృష్ట్యా రాజ్యాంగంలో భాగం కాదు.
III. 1976 సవరణ ద్వారా లౌకిక అనే పదాన్ని చేర్చారు.

A) I మరియు III
B) II మరియు III
C) కేవలం II
D) I, II, III అన్నీ సరైనవి

Ans: A
( II తప్పు - ప్రవేశిక రాజ్యాంగ భాగమే, సుప్రీం కోర్టు తీర్పుల ద్వారా ఇది స్పష్టమైంది)

**6. కింది వాటిలో సరికాని జత ఏది?**

A) ఫ్రాన్స్ - గణతంత్ర విధానం
B) జర్మనీ - అత్యవసర పరిస్థితులు
C) కెనడా - లిఖిత రాజ్యాంగం
D) USSR - సామ్యవాద భావన

Ans: C
కెనడాలో లిఖిత రాజ్యాంగం ఉన్నా భారత రాజ్యాంగంలోని లిఖిత రూపం అమెరికా నుండి తీసుకోబడింది .

**7. కింది జతలలో తప్పు ఏది?**

A) ఆస్ట్రేలియా - ఉభయ సభల సంయుక్త సమావేశం
B) అమెరికా - రాష్ట్రపతి తొలగింపు తీర్మానం
C) బ్రిటన్ - ద్విసభా వ్యవస్థ
D) కెనడా - న్యాయ సమీక్ష

Ans: D న్యాయ సమీక్ష అమెరికా నుండి తీసుకోబడింది

**8. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**

I. 356వ ఆర్టికల్ భావన భారత ప్రభుత్వం చట్టం 1935 నుంచే వచ్చింది.
II. ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను కెనడా నుంచి తీసుకున్నారు.
III. ఫెడరల్ కోర్టు స్థాపన బ్రిటన్ రాజ్యాంగం ఆధారంగా జరిగింది.
IV. గవర్నర్ విచక్షణ అధికారాలు 1935 చట్టం నుంచే పొందినవి.

A) I, IV B) I, II
C) I, III, IV
D) I, IV మాత్రమే

ANS : A
(II ఉమ్మడి జాబితా మరియు సహకార సమాఖ్య భావనలను ఆస్ట్రేలియా నుంచి; III - ఫెడరల్ కోర్టు స్థాపన 1935 చట్టం నుంచి తీసుకున్నారు )

**9. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**

I. ప్రాథమిక హక్కులు అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు
II. రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) స్విట్జర్లాండ్ నుంచి తీసుకున్నది.
III. స్వతంత్ర న్యాయ వ్యవస్థ భావన అమెరికా నుంచి తీసుకున్నారు.
IV. రాజ్యాంగ అధిక్యత భావన USSR నుంచి తీసుకున్నారు.

A) I, III B) I, II, III
C) I, III, IV D) I మాత్రమే

ANS : A
(II–రాజ్యాంగ సవరణ ప్రక్రియ (ఆర్టికల్ 368) దక్షిణాఫ్రికా నుంచి రాజ్యాంగ అధిక్యత భావన అమెరికా నుంచి తీసుకున్నారు )

## భారత రాజ్యాంగం ఆధారాలు - వివిధ దేశాల నుంచి గ్రహించిన అంశాలు

- **1935 భారత ప్రభుత్వం** : కేంద్ర రాష్ట్ర సంబంధాలు , గవర్నర్ విచక్షణ అధికారాలు,ఫెడరల్ కోర్టు, పబ్లిక్ సర్వీస్ కమిషన్స్, సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన - 356 నిబంధన,
- **బ్రిటన్ రాజ్యాంగం :** పార్లమెంటరీ ప్రభుత్వం, ద్విసభ పద్ధతి, సమన్యాయ పాలన, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటి స్పీకర్, CAG, అటార్నీ జనరల్, ఏక పౌరసత్వం, రిట్లు జారీచేసే విధానం , శాసన సభల సభ్యుల హక్కులు.
- **అమెరికా రాజ్యాంగం :** ప్రాథమిక హక్కులు, లిఖిత రాజ్యాంగం, న్యాయ సమీక్ష, ప్రవేశిక, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయ వ్యవస్థ, ఉపరాష్ట్రపతి పదవి రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం, రాజ్యంగ సవరణ బిల్లుకు రాష్ట్రాల ఆమోదం, రాజ్యాంగ ఆధిక్యత.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:** ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతిని ఎన్నుకునే నైష్పత్తిక ప్రాతినిధ్యం, ఒక ఓటు బదిలీ పద్ధతి, రాజ్య సభకు విశిష్ట సభ్యుల నియామకం (12 మందిని ), న్యాయ సంరక్షణ, న్యాయ సంరక్షణ లేని హక్కులు .
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం :** ఉమ్మడి జాబితా, ఉభయ సభల సంయుక్త సమావేశం, అంతరాష్ట్ర వ్యాపారము , సహకార సమాఖ్య .
- **వైమర్ రిపబ్లిక్ (జర్మనీ)** : జాతీయ అత్యవసర పరిస్థితి, ప్రాథమిక హక్కులను రద్దు చేసే అధికారం
- **పుర్వపు USSR (రష్యా)** : ప్రాథమిక విధులు , సామ్యవాద సూత్రాలు, ప్రవేశిక లోని సామాజిక , ఆర్థిక, రాజకీయ న్యాయం.
- **కెనడా** : అవశిష్ట అధికారాలు, గవర్నర్‌లను నియమించే పద్ధతి, బలమైన కేంద్ర ప్రభుత్వం, 143 నిబంధన ప్రకారం సుప్రీంకోర్టు సలహాను రాష్ట్రపతి కోరడం .
- **ఫ్రాన్స్** : స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, గణతంత్ర విధానం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం .
- **జపాన్** : చట్టం నిర్దేశించిన పద్ధతి , 21 వ నిబంధన లోని జీవించే హక్కు .
- **దక్షిణాఫ్రికా** : రాజ్యాంగ సవరణ పద్ధతి ( 368 ) , రాజ్య సభ సభ్యుల ఎన్నిక పద్ధతి .
- **స్విట్జర్లాండ్** : ప్రధానమంత్రి, మంత్రి మండలి, సమిష్టి బాధ్యత.



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

## PREVIOUS QUESTIONS

**1. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.
2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.
3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.
4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ　　2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే　　4. 2 మరియు 4

**2. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్‌ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.
2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.
3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.
4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.
5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5　　2. 1,3 మరియు 5
3. 2 మరియు 3　　4. 1,2 మరియు 4

**3. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.
2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.
3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.
4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4　　2. 2,3 మరియు 4
3. 3 మరియు 4　　4. 1,3 మరియు 4

**4. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.
2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్‌ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.
3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించి కాదు.
4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్



ఓవర్ బ్రిడ్జ్‌లు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3　　2. 4 మాత్రమే
3. 1 మరియు 4　　4. 2 మాత్రమే

**5. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి
2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి
3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం
4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి
5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ లిమిటెడ్) (ఎపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5　　2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే　　4. 3 మరియు 4

**6. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్ళలో 1 ఎమ్‌పిటిఎ (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఎ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.
2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్‌ఆర్‌ఇడిసిఎపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.
3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ నత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.
4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3　　2. 1 మరియు 4
3. 1,2 మరియు 3　　4. 3 మరియు 4

**జవాబులు :**
1)3 2)1 3)4 4)3 5)2 6)1

# APPSC, TSPSC DSC SI of Police

# జనరల్ సైన్స్

**1. ఫ్రిజ్ నుండి తీసిన ఆపిల్ కంటే పుచ్చకాయ ఎక్కువ సేపు చల్లగా ఉండటానికి కారణం?**

1. అది పరిమాణంలో పెద్దగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పదార్థం కలిగి ఉంటుంది.
2. అది ఎక్కువ విశిష్ట ఉష్ణం ఎక్కువగా ఉండే నీటిని కలిగి ఉంటుంది.
3. వాతావరణంలో ఉండే వేడిని పరావర్తనం చేసే ఆకుపచ్చ రంగును ఎక్కువగా కలిగి ఉంటుంది.
4. ఉష్ణాన్ని లోపలకు ప్రవేశింపనీయని దళసరి తొక్కను కలిగి ఉంటుంది.

**2. కింది వాటిలో ఏ శబ్ద పౌనఃపున్యము సాధారణ మానవ చెవికి వినిపించదు?**

1. 25　　2. 1200
3. 15000　　4. 30000

**3. వెన్న తీసిన పాల యొక్క విశిష్ట సాంద్రత ఎంత?**


1. వెన్న తీయని పాలకంటే ఎక్కువ
2. వెన్న తీయని పాలకంటే తక్కువ
3. ఏమీతేడా ఉండదు
4. విశిష్ట సాంద్రత నీటి కంటే తక్కువ

**4. క్రింది వానిలో ఏది సమానమైన బరువును పోల్చినపుడు ఎక్కువ కెఫిన్‌ను కలిగి ఉంటుంది?**

1. కాఫీ బీన్స్　　2. తేయాకు
3. కాఫీ చాక్లెట్　　4. మిల్క్ చాక్లెట్

**5. ఒక శాంకవ కుప్పెలో ఉన్న జింక్‌కు హైడ్రాలిక్ ఆమ్లాన్ని కలిపి మండుతున్న అగ్గిపుల్లను కుప్పె ముఖ ద్వారం వద్ద ఉంచితే ఏం జరుగుతుంది?**

1. కుప్పెలోని వాయువు దహనం కావడం వల్ల




మంట అంటుకుంటుంది.
2. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
3. అగ్గిపుల్ల మామూలుగా మండుతుంది
4. అగ్గిపుల్ల బలహీనంగా మండుతుంది.క

**6. అమెరికాలోని లిబర్టీ విగ్రహం ఆకుపచ్చ రంగులో ఉండడానికి కారణం?**

1. రాగి క్షయకరణము
2. రాగి ఆక్సీకరణ చెందడం
3. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించడం
4. ప్రతి 30 ఏళ్ళకు ఒకసారి రంగు పాలిష్ వేస్తారు.

**7. క్రింది వానిలో ఏ మొక్కల్లో పత్రహరితము ఉండదు?**

1. నాగజెముడు పొర (కాక్టస్)
2. ఆర్కిడ్
3. బంగారుతీగ (కస్కూట లేక డాడర్)
4. అత్తిపత్తి

**8. క్రింది వానిలో ఏది పుట్టుకతో వచ్చే వ్యాధి?**

1. సికిల్ సెల్ రక్తహీనత　　2. కుష్టు
3. పార్కిన్‌సన్ వ్యాధి　　4. క్రోన్ వ్యాధి

**9. కండర పుష్టికి అథ్లెటిక్ క్రీడాకారులకు ఇది కావాలి?**

1. అధిక కాలరీలు కలిగిన ఆహారం
2. అధిక విటమిన్‌లు కలిగిన ఆహారం
3. అధిక గ్లూకోజ్ కలిగిన ఆహారం
4. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం

**10. మానవ ఊపిరితిత్తిలోని శ్వాసనాళాలను మొత్తాన్ని విడదీసి పరిస్తే అది ఎంత విస్తీర్ణం అవుతుంది?**

1. పెద్ద స్టేడియం　　2. టెన్నిస్ కోర్టు
3. ఫుట్‌బాల్ మైదానం　　4. చిన్న గది

**11. ఒక చెక్కముక్క మరియు ఒక ఇనుపముక్కలను కింది వానిలో 15 నిమిషాల పాటు ఉంచి బయటకి తీసి స్పృశిస్తే ఏది చల్లగా ఉంటుంది?**

1. చెక్క　　2. ఇనుము
3. రెండూ చల్లదనములో సమానంగా ఉంటాయి
4. వాతావరణంపై ఆధారపడి ఉంటుంది.

**12. సున్నపురాయిని (కాల్షియం కార్బోనేట్) పరీక్ష నాళికలో ఉంచి సారాయి దీపంతో వేడిచేస్తూ, ఒక మండే అగ్గిపుల్లను పరీక్ష నాళిక ముఖం వద్ద ఉంచినపుడు ఏం జరుగుతుంది?**

1. మంట ఆరిపోతుంది
2. అగ్గిపుల్ల మరింత ప్రకాశవంతంగా మండుతుంది
3. అగ్గిపుల్ల అదే ప్రకాశంతో మండుతుంది
4. అగ్గిపుల్ల ఆరిపోతుంది.

**13. ముక్కిపోవటం ఒక**

1. క్షయకరణ చర్య　　2. ఆక్సీరణ చర్య
3. తటస్థీకరణ చర్య
4. ఇచ్చిన సమాధానాలు ఏవీ కావు

**14. వాహనాలకు ఉండే రియర్ వ్యూ మిర్రర్**

1. సమతల అద్దం
2. పుటాకార అద్దం　　3. కుంభాకార అద్దం
4. సగం పుటాకార, సగం కుంభాకార అద్దం

**జవాబులు :**

1)2, 2)4, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)4, 10)2, 11)311)2, 12)1, 13)2, 14)3

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. విషవత్తులు అనగా**
1. మార్చి 21న, సెప్టెంబరు 23న ప్రపంచమంతా పగలు, రాత్రి సమానంగా ఉండుట.
2. జూన్ 21న సూర్యుడు కర్కటరేఖపై నిటారుగా పడుట.
3. డిసెంబర్ 22న, సూర్యుడు మకరరేఖపై నిటారుగా పడుట.
4. జూన్ 21న, డిసెంబరు 22న పగలు, రాత్రులు సమానంగా ఉండుట.

**2. భూభ్రమణ దశ**
1. తూర్పు నుండి పడమరకి
2. పడమర నుండి తూర్పుకు
3. ఉత్తరం నుండి దక్షిణంకి
4. దక్షిణం నుండి ఉత్తరంకి

**3. భూ పరిభ్రమణానికి పట్టు సమయం**
1. 365 రోజులు 2. 366 రోజులు
3. 365 రోజుల 5.56 గంటలు
4. 366 రోజుల 5.56 గంటలు

**4. అక్ష ధృవత్వం అనగా**
1. రాత్రి వేళల్లో దక్షిణాన ధృవనక్షత్రాన్ని చూడటం
2. భూమి అక్షం ఎల్లపుడు ఒకే వైపుకు ఉండకపోవటం
3. భూమి అక్షం అప్పుడప్పుడు ధృవనక్షత్రం వైపు ఉండటం.
4. భూమి అక్షం ఎల్లపుడు ధృవనక్షత్రాన్ని చూపించడం.

**5. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) – సూర్యుడు తూర్పున ఉదయించి పశ్చిమాన అస్తమిస్తున్నాడు.
కారణం (ఆర్) – భూమి పడమర నుండి తూర్పుకి భ్రమణం చెందుతుండడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**6. క్రింది వాటిని జతపరచుము.**

| రోజు | సూర్యుని కిరణాలు ప్రసరించే అక్షాంశం |
|---|---|
| 1. మార్చి 21 | ఎ. $0^0$ అక్షాంశం |
| 2. జూన్ 21 | బి. భూమధ్యరేఖ |
| 3. సెప్టెంబరు 23 | సి. మకరరేఖ |
| 4. డిసెంబరు 22 | డి. కర్కటరేఖ |


1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-బి,2-డి,3-ఎ,4-సి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-సి,2-బి,3-ఎ,4-డి


**7. క్రింది ఏ పరిస్థితులు ధృవ ప్రాంతాల్లో కనిపిస్తాయి?**
ఎ. పగలు ఉన్న సమయంలో సూర్యుని కిరణాలు నిటారుగా పడతాయి.
బి. ధృవ ప్రాంతం సూర్యోదయం అయ్యే ప్రదేశానికి కొంచెం ఎత్తులో ఉంటుంది.
సి. ఆర్కిటిక్ సముద్రం సంవత్సరం పొడవునా గడ్డకట్టుకుపోయేంత చలి పరిస్థితులు ఉంటాయి.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**8. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతూ అక్షం వంగి**

## Earth Movements and Seasons

## భూ చలనాలు-ఋతువులు




## భూ చలనాలు - ఋతువులు

**లేదనుకుంటే క్రింది ఏ పరిస్థితి ఏర్పడి ఉండేది?**
1. ఇప్పుడు ఉన్న పరిస్థితులే ఉండావి.
2. ధృవాలకు ఎక్కువ వేడి లభించేది.
3. చంద్రుడిపై ఉన్న పరిస్థితులు భూమిపై ఉండేవి
4. ఉత్తర, దక్షిణార్ధ గోళాలకు ఒకే మోతాదులో వేడి లభించేది.

**9. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ప్రతిపాదన (ఎ) – ధృవప్రాంతంలో వేసవికాలం (పగలు) ఉన్న 6 నెలల కాలంలో కూడా అంతగా వేడెక్కదు.
కారణం (ఆర్) – సూర్యోదయం అయ్యే ప్రదేశానికి (క్షితిజ రేఖ లేదా దిగ్మండలం) కొంచెం ఎత్తులో ధృవప్రాంతం ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం
4. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.

**10. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం**
1. జపాన్ 2. ఇంగ్లాండ్
3. నార్వే 4. థాయ్‌లాండ్

**11. క్రింది వాక్యాలను పరిశీలించి వాటిలో సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. భారతదేశంలో దక్షిణాన తమిళనాడు, కేరళ, అండమాన్‌లలో చలికాలంలో చాలా చల్లగా ఉండదు.
బి. ఈశాన్య రాష్ట్రాలలో వేసవికాలంలో చాలా వేడిమి ఉండదు.
సి. ఉత్తర భారతదేశంలో ఎక్కువభాగం ఈ మూడు కాలాల్లో వెచ్చని వేసవికాలాలు, చల్లటి శీతాకాలాలు మరియు వర్షపు ఋతుపవనాలు ఉండవు.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మాత్రమే – 4. ఎ,బి మరియు సి

**12. క్రింది వాటిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. భూమధ్యరేఖకు పూర్తిగా ఉత్తరాన ఉన్న ఖండం ఐరోపా
బి. భూమధ్యరేఖకు పూర్తిగా దక్షిణాన ఉన్న ఖండం ఆస్ట్రేలియా
సి. భూమధ్యరేఖకు ఉత్తరాన, దక్షిణాన విస్తరించిన ఖండం ఉత్తర అమెరికా
1. ఎ మరియు బి 2. బి మరియు సి 3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**13. క్రింది వాటిలో ఏది కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
ఎ. భూమి బంతిలాగా గోళాకారంలో ఉండటం, దాని ఉపరితలం ఒంపు తిరిగి ఉండటం
బి. భూమి భ్రమణం చెందటం.
సి. భూమి చుట్టూ చంద్రుడు నెలకు ఒకసారి తిరగటం.
డి. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే తలంతో పోలిస్తే తన చుట్టూ తాను తిరిగే అక్షం ఒంపు కలిగి ఉండటం.
ఇ. భూమి పరిభ్రమణం
1. ఎ మరియు బి 2. బి మరియు ఇ
3. సి మాత్రమే 4. డి మాత్రమే

**14. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నపుడు సంవత్సరమంతా దాని అక్షం ఒకే వైపుకు వంగి ఉండదు.
బి. అది ధృవనక్షత్రం వైపు చూపిస్తూ ఉండుటను 'అక్ష ధృవత్వం' అంటారు.
సి. రాత్రివేళ్ళల్లో ఉత్తరాన ధృవనక్షత్రం కనిపిస్తుంది.
1. ఎ & బి నిజం, సి తప్పు
2. ఎ,బి & సి నిజం
3. ఎ నిజం, బి & సి తప్పు
4. ఎ తప్పు బి మరియు సి నిజం

**15. క్రింది వానిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖ నుండి మకరరేఖకు మధ్య ఉన్న ప్రాంతం : ఉష్ణ మండలం.
బి. ఉష్ణమండలం – ధృవమండలం మధ్య ఉన్న ప్రాంతం : అతిశీతల మండలం.
సమ శీతోష్ణమండలం నుండి ధృవాల బిందువుల వరకు : శీతల మండలం.
1. ఎ మరియు సి 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**16. భూమిపై కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
1. భూ భ్రమణం
2. భూమి అక్షం ఒంపు కలిగి ఉండటం
3. భూ పరిభ్రమణం
4. ఖండాలు, మహాసముద్రాల విస్తరణ

**17. భూమి అక్షం**
1. $66\ {}^{1}/_{2}{}^{0}$ వంగి ఉంది
2. $23^{1}/_{2}{}^{0}$ వంగి ఉంది
3. $90^0$ కోణంలో కక్ష్య తలంపై ఉంటుంది.
4. వంగి ఉండి, సంవత్సరమంతా ఒకే వైపుకు ఉండదు.

**18. క్రింది వాటిలో సరిగ్గా జతపరచిన వాటిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల జూన్
బి. మకరరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల డిసెంబరు.
సి. భూమధ్య రేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెలలు జనవరి, అక్టోబరు.
1. ఎ మరియు సి 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మాత్రమే

**19. పగలు-రాత్రులు సంభవించడం, స్థానిక ఉష్ణోగ్రతలు గాలులు కదలికలకు కారణం క్రింది వాటిలో ఏది?**
1. భూ భ్రమణం 2. భూ పరిభ్రమణం
3. చంద్రుడు భూమి చుట్టూ తిరగడం
4. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ భూమి చుట్టూ తిరగడం.

**20. సూర్యుడు ప్రకాశవంతంగా చేసే భూమి యొక్క గోళాకారపు అంచును ఏమంటారు?**
1. ప్రకాశ అంచు 2. ప్రకాశ భూమి
3. ప్రకాశ అర్ధవృత్తం 4. ప్రకాశ వృత్తం.

**జవాబులు :** 1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)1, 10)3, 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)4, 17)2, 18)3, 19)1, 20)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ
9849972622

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫొటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

# Previovs Paper
# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-2

( గత సంచిక తరువాయి)

**87.జన్యుపరంగా మార్పు చెందిన (జీఎమ్) పంటలకు సంబంధించిన ప్రాథమిక పర్యావరణ ఆందోళన ఏమిటి?**
1. జీఎమ్ కాని పంటలతో పర-పరాగసంపర్కం
2. పురుగుమందుల వాడకం తగ్గడం
3. దిగుబడి పెరగడం
4. నేల క్షీణత

**88.భారతదేశంలో జన్యుపరంగా మార్పు చెందిన జీవులను (జీఎమ్ఓలు) ఏ సంస్థ నియంత్రిస్తుంది?**
1. ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ)
2. జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ (జీఇఎసి)
3. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి)
4. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్)

**89.క్రింది వాటిలో వ్యవసాయంలో ఉపయోగించే పర్యావరణ అనుకూల సాంకేతికతకు ఏది ఉదాహరణ?**
1. జన్యుపరంగా మార్పు చెందిన పంటలు
2. సేంద్రీయ వ్యవసాయం
3. పురుగుమందుల పిచికారీ
4. రసాయన ఎరువులు

**90.పర్యావరణంపై సాంప్రదాయ వ్యవసాయం యొక్క ప్రభావాన్ని (ముఖ్యంగా నీటికొరత ఉన్న ప్రాంతాల్లో) తగ్గించగల సాంకేతికత ఏది?**
1. బిందు సేద్యం
2. రసాయన పురుగుమందులు
3. వరద నీటి పారుదల
4. ఏటా ఒకే పంటను ఒకే భూమిలో పండించుట (మోనోక్రాపింగ్)

**91.బయోరెమిడియేషన్ యొక్క ప్రాథమిక వినియోగం దేనికి?**
1. వాయు కాలుష్యం
2. నేల కాలుష్యం
3. శబ్ద కాలుష్యం
4. నీటిద్వారా వచ్చే వ్యాధులు

**92. చమురు చిందటాలను శుద్ధి చేయడానికి క్రింది వాటిలో ఏ బయో రెమిడియేషన్ పద్ధతిని ఉపయోగిస్తారు?**
1. ఫైటో రెమిడియేషన్
2. బయో అగ్మెంటేషన్
3. బయో వెంటింగ్
4. మైకో రెమిడియేషన్

**93.వ్యర్థ రకాన్ని దాని సరైన తొలగించే పద్ధతితో సరిపోల్చండి.**

వ్యర్థ రకం — తొలగించే (డిస్పోజల్) పద్ధతి
ఎ. సేంద్రీయ వ్యర్థాలు — 1. దహనం
బి. ఈ-వేస్ట్ — 2. పదార్థములను కప్పి ఎరువు తయారు చేయుట (కంపోస్టింగ్)
సి. ప్రమాదకర వ్యర్థాలు — 3. వ్యర్థాలను గుంటలలో పూడ్చటం (ల్యాండ్ ఫిల్లింగ్)
డి. పగిలిన గాజు ముక్కలు — 4. పునర్ వినియోగం (రీసైక్లింగ్)

కోడ్‌లు :
1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-2, బి-4, సి-3, డి-1
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**94. వ్యర్థాలను పారవేసే పద్ధతిని దాని లాభాలు లేదా నష్టాలతో సరిపోల్చండి?**

పారవేయు (డిస్పోజల్) పద్ధతి — లాభాలు/నష్టాలు
ఎ. ల్యాండ్ ఫిల్లింగ్ — 1. తక్కువధర, కానీ దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.
బి. దహనం — 2. వ్యర్థాల పరిమాణాన్ని తగ్గిస్తుంది, కానీ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది.
సి. కంపోస్టింగ్ — 3. బయోగ్యాస్ వంటి ఉపయోగకరమైన ఉప ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది, కానీ భూమి అవసరం.
డి. రీసైక్లింగ్ — 4. వనరులను సంరక్షిస్తుంది, కానీ మౌలిక సదుపాయాలు అవసరం.

1. ఎ-2, బి-4, సి-1, డి-3
2. ఎ-4, బి-2, సి-3, డి-1
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-2, సి-1, డి-3



**95.ఘన వ్యర్థ నిర్వహణలో (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) సున్నా వ్యర్థాల విధానాన్ని (జీరో వేస్ట్ కాన్సెప్ట్) అనుసరించినందుకు గాను ఏ భారతీయ నగరం గుర్తింపు పొందింది?**
1. ముంబై
2. ఢిల్లీ
3. పూణె
4. ఇండోర్

**96.క్రింది వాటిలో ప్రపంచ వాతావరణ మార్పు (గ్లోబల్ క్లైమేట్ చేంజ్) యొక్క టిప్పింగ్ పాయింట్ ఏది?**
1. ఆర్కిటిక్ మంచు నష్టం
2. కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపు
3. పెరిగిన అటవీ నిర్మూలన
4. సౌర వికిరణంలో తగ్గుదల.

**97.ఓజోన్ రంధ్రం ప్రధానంగా దీని విడుదల వలన ఏర్పడుతుంది?**
1. కార్బన్ డయాక్సైడ్
2. క్లోరోఫ్లోరో కార్బన్‌లు (సిఎఫ్‌సిలు)
3. నైట్రస్ ఆక్సైడ్
4. మీథేన్

**98.ఏ అంతర్జాతీయ ఒప్పందం వాతావరణ మార్పులను ఎదుర్కొవటానికి గ్రీన్‌హౌస్ ఉద్గారాలను తగ్గించటంపై దృష్టి సారించదు?**
1. మాంట్రియల్ ప్రోటోకాల్
2. క్యోటో ప్రోటోకాల్
3. పారిస్ ఒప్పందం
4. బాసెల్ కన్వెన్షన్

**99.వాతావరణ మార్పులపై భారతదేశం యొక్క జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) వీటిని పరిష్కరించటం లక్ష్యంగా పెట్టుకుంది?**
1. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు మాత్రమే
2. వాతావరణ మార్పుల కోసం ఉపశమన మరియు అనుసరణ వ్యూహాలు
3. జీవవైవిధ్య పరిరక్షణ
4. వాయు కాలుష్య నియంత్రణ

**100.బ్లాక్ కార్బన్ యొక్క ఏ ముఖ్య లక్షణం గ్లోబల్ వార్మింగ్‌ను వేగవంతం చేస్తుంది?**
1. ఇది ఒక రకమైన మీథేన్
2. ఇది అసంపూర్ణ దహనం ద్వారా ఉత్పత్తి చేయబడిన స్వల్పకాలిక కాలుష్యం
3. ఇది సిఎఫ్‌సిల ద్వారావిడుదల చేయబడుతుంది.
4. ఇది నేరుగా ఓజోన్ పొరను క్షీణింపజేస్తుంది.

**101.పారిస్ ఒప్పందం ద్వారా నిర్దేశించబడిన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలకు క్రింది దేశాల్లో ఏది(వి) చట్టబద్ధంగా కట్టుబడి ఉంది (ఉన్నాయి)?**
1. యునైటెడ్ స్టేట్స్ మరియు చైనా
2. భారతదేశం
3. యూరోపియన్ యూనియన్
4. వీటిలో ఏవీ లేవు.

**102.వాతావరణ మార్పులపై భారతదేశ జాతీయ కార్యాచరణ ప్రణాళిక (ఎన్ఎపిసిసి) లో ఎన్ని ప్రధాన నియోగములు (మిషన్లు) చేర్చబడ్డాయి?**
1. 5
2. 8
3. 12
4. 10

**103.ప్రజారోగ్యంలో భారతదేశం ఎదుర్కొంటున్న ద్వంద్వ భారం ఏమిటి?**
1. అంటు మరియు సంక్రమించని (నాన్-కమ్యూనికేబుల్) వ్యాధుల పెరుగుదల రేట్లు.
2. అధిక భారం ఉన్న వైద్యులు మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు.
3. బీమా మరియు ఆర్థిక అందుబాటు (యాక్సెస్) లేకపోవడం.
4. ఊబకాయం మరియు పోషకాహార లోపం రెండిటి యొక్క అధిక రేట్లు.

**104.సుస్థిర అభివృద్ధి భావన మొదట ఏ నివేదిక ద్వారా ప్రాచుర్యం పొందింది?**
1. యుఎన్‌డిపి నివేదిక 1992
2. ప్రపంచ బ్యాంకు నివేదిక 1985
3. బ్రంట్ ల్యాండ్ కమిషన్ నివేదిక 1987
4. రియో డిక్లరేషన్ 1992

**105.సుస్థిర అభివృద్ధి యొక్క కీలక లక్ష్యం ఏమిటి?**
1. పర్యావరణ ప్రభావాల పట్ల ఎలాంటి పట్టింపులేని ఆర్థిక వృద్ధి
2. సామాజిక సమానత్వం, ఆర్థిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు భరోసా
3. ప్రపంచ జనాభా పెరుగుదలను పరిమితం చేయడం.
4.అన్నిటికంటే పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం.

**106.క్రింది వాటిలో ఏది సుస్థిరత యొక్క మూడు స్తంభాలలో ఒకటి కాదు?**
1. పర్యావరణ సుస్థిరత
2. ఆర్థిక సుస్థిరత
3. సామాజిక సుస్థిరత
4. రాజకీయ సుస్థిరత

**107.ఐక్యరాజ్యసమితి ఎన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (యస్‌డిజిలు) ఏర్పాటు చేసింది?**
1. 17
2. 10
3. 12
4. 20

**108.ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌తో సంబంధం లేని విషయం**
1. ఆరోగ్యమిత్ర
2. ఆరోగ్య ఐడి
3. సాండ్ బాక్స్
4. ఆరోగ్య సంరక్షణ నిపుణుల రిజిస్ట్రీ

**109.వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు (సర్క్యులర్ ఎకానమీ) సంబంధించి క్రింది వాటిలో ఏది నిజం?**
1. ఇది శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడం పై దృష్టి పెడుతుంది.
2. ఇది వ్యర్థాలను తగ్గించడానికి పదార్థాల పునర్ వాడకం, పునర్వినియోగం (రీసైక్లింగ్) మరియు మరమ్మత్తులను పోత్సహిస్తుంది.
3. ఇది సరళ రేఖామార్గ (లీనియర్) ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.
4. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంపైనే ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది.

**110.ఏ ప్రపంచ శిఖరాగ్ర సమావేశం (గ్లోబల్ సమ్మిట్) అజెండా (కార్యక్రమ పట్టిక) 21 మరియు రియో డిక్లరేషన్ (రియో ప్రకటన) ఆమోదించడానికి దారి తీసింది?**
1. క్యోటో ప్రోటోకాల్
2. ఎర్త్ సమ్మిట్ 1992
3. యుఎన్ క్లైమెట్ ఛేంజ్ కాన్ఫరెన్స్ 2015
4. వరల్డ్ హెల్త్ అసెంబ్లీ 2000

**111.భారతదేశంలో క్రింది వాటిలో ఏ ప్రజారోగ్య ప్రచారాన్ని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి ప్రారంభించారు?**
1. స్వచ్ఛ భారత్ అబియాన్
2. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన
3. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం
4. మిషన్ ఇంద్రధనుస్

**112.ఆయుష్మాన్ భారత్ ప్రాథమికంగా ఏ వర్గానికి ఆరోగ్య సంరక్షణను అందించటం లక్ష్యంగా పెట్టుకుంది?**
1. పట్టణ మధ్య తరగతి కుటుంబాలు
2. గ్రామీణ మరియు పేద జనాభా
3. వయో వృద్ధులు (సీనియర్ సిటిజన్లు)
4. ప్రభుత్వంతో సంబంధం లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు (ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లు)

**జవాబులు :**

**87)1, 88)2, 89)2, 90)1, 91)2, 92)2, 93)1, 94)3, 95)4, 96)1, 97)2, 98)4, 99)2, 100)2, 101)4, 102)2, 103)4, 104)3, 105)2, 106)4, 107)1, 108)1, 109)2, 110)2, 111)1, 112)2**

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

# ధన్‌ఖడ్ రాజీనామా

**14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి 21-07-2025న రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నా ఆయన పదవి నుంచీ వైదొలగటం సంచలనం సృష్టించింది. రాజ్యసభ చైర్మన్ కూడా ఐన ఉపరాష్ట్రపతి తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయటం స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి. ఈ వివరాలు తెలుసుకుందాం...**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 21-07-2025న రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హెూదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించుతున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు.


**స్వతంత్ర భారత చరిత్రలో మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడో వారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ షెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు.

- రాజ్యాంగంలోని 67(ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు.
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యాంగంలోని అర్టికల్ 68వ నింబంధన ప్రకారం ఉపరాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఇతర కారణాల వలన ఖాళీ అయిన వెంటనే ఎన్నికలు జరగాల్సి ఉంది.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు మిగిలిన కాలానికి కాకుండ ఐదేళ్ల వరకు పదవీలో ఉంటారు.
- ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

**భారత ఉపరాష్ట్రపతి– రాజ్యాంగ నిబంధనలు**

- **ఆర్టికల్ 63** – భారత ఉపరాష్ట్రపతి ఉంటారు
- **ఆర్టికల్ 64** – ఉపరాష్ట్రపతి మరే ఇతర వేతనంతో కూడిన పదవిని నిర్వహించరాదు మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ యొక్క వాస్తవిక చైర్మన్ గా పనిచేస్తారు.
- **ఆర్టికల్ 65** – కార్యాలయంలో స్వల్ప ఖాళీలు ఉన్నప్పుడు లేదా లేదా రాష్ట్రపతి లేనప్పుడు, ఉపరాష్ట్రపతి తన కోసం భర్తీ చేస్తారు
- **ఆర్టికల్ 66** – పార్లమెంటు ఉభయ సభల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి ప్రతినిధుల సభలో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ పనిచేయడానికి అనుమతి లేదు.
- **ఆర్టికల్ 67** – నియమితులైన నాటి నుంచి ఉపరాష్ట్రపతి పదవిలో అయిదేళ్ల పాటు ఉండాలి.
- **ఆర్టికల్ 68** – పదవీకాలం ముగియకముందే ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటింగ్ నిర్వహించాలి.
- ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా లేదా తొలగింపుతో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి.
- **ఆర్టికల్ 69–** ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి ముందు లేదా ఆ హోదాలో తాను నామినేట్ చేసిన వ్యక్తి ముందు ప్రమాణం చేయాలి.
- **ఆర్టికల్ 70–** ఇతర అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తారు.




## ఉపరాష్ట్రపతులుగా పనిచేసిన వ్యక్తుల వివరాలు

| ఉపరాష్ట్రపతి | రాష్ట్రం | పదవీకాలం | పోటీ అభ్యర్థి |
|---|---|---|---|
| 1. సర్వేపల్లి రాధాకృష్ణన్ | తమిళనాడు | 1952–1962 | ఏకగ్రీవం |
| 2. జాకీర్ హుస్సేన్ | ఆంధ్రప్రదేశ్ | 1962–1967 | ఎన్.సి.సమంత్సిన్హార్ |
| 3. వివి.గిరి | ఒడిశా | 1967–1969 | మహ్మమద్ హబీబ్ |
| 4. గోపాల్ స్వరూప్ పాథక్ | ఉత్తర ప్రదేశ్ | 1969–1974 | ఏకగ్రీవం |
| 5. బి.డి.జెట | కర్ణాటక | 1974–1979 | నిరల్ ఎనెమ్ హోరో |
| 6. మహ్మమద్ హిదాయితుల్లా | మధ్యప్రదేశ్ | 1979–1984 | ఏకగ్రీవం |
| 7. రామస్వామి వెంకట్రామఁ | తమిళనాడు | 1984–1987 | బిసి కాంబ్లే |
| 8. శంకర్ దయాళ్ శర్మ | మధ్యప్రదేశ్ | 1987–1992 | ఏకగ్రీవం |
| 9. కె.ఆర్.నారాయణన్ | కేరళ | 1992–1997 | కాకా జోగీందర్ సింగ్ |
| 10. కృష్ణకాంత్ | పంజాబ్ | 1997–2022 | సుర్జీత్‌సింగ్ బర్నాల్ |
| 11. భైరోన్ సింగ్ షెకావత్ | రాజస్థాన్ | 2002–2007 | సుశీల్ కుమార్ సిండే |
| 12. మహ్మద్ అన్సారీ | పశ్చిమబెంగాల్ | 2007–2012 | నజ్మా హెప్తుల్లా |
| మహ్మద్ అన్సారీ | | 2012–2017 | జశ్వంత్ సింగ్ |
| 13. వెంకయ్య నాయుడు | ఆంధ్రప్రధేశ్ | 2017–2022 | గోపాల కృష్ణ గాంధీ |
| 14. జగదీప్ ధన్‌ఖడ్ | రాజస్థాన్ | 2022–2025 | మార్గరెట్ అల్వా |

**ఉపాధ్యక్షుడి గురించి వివరాలు**

- దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగగా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాథక్, మహ్మద్ హిదాయుతుల్లా, శంకర్ దయాళ్ శర్మ,
- అత్యధిక కాలం పనిచేసిన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ – 10 సంవత్సరాలు
- రెండు సార్లు రాష్ట్రపతులుగా పనిచేసినది సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మమద్ అన్సారీ
- అతి తక్కువ కాలం పనిచేసిన రాష్ట్రపతి వివిగిరి 1 సంవత్సరం 355 రోజులు
- తొలి దళిత ఉపరాష్ట్రపతి కెఆర్.నారాయణన్
- ఉపరాష్ట్రపదవి నిర్వహించి రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన ఏకైక వ్యక్తి భైరాన్ సింగ్ షెకావత్
- పదవికి తొలి సారిగా రాజీనామ చేసిన ఉపరాష్ట్రపతి – వి.వి.గిరి
- ఉపరాష్ట్రపతి పదవికి పదవీకాలంలో రాజీనామా చేసినది– వి.వి.గిరి, భైరాన్ సింగ్ షెకావత్, జగదీప్ ధన్‌ఖడ్

**ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతులుగా పనిచేసిన వారు**

సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్.

**జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ ప్రస్థానం**

- **జననం :** మే18,1951న రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని కితానా గ్రామంలో హిందూ రాజస్థానీ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోకల్‌చంద్, కేసరీ దేవి.
- 1979లో రాజస్థాన్‌హైకోర్టులో లాయర్‌గా చేరిక
- 9వ లోక్‌సభ సభ్యుడిగా 1989–91 ఎన్నిక
- 1989లో జనతాదళ్ ఎంపిగా ఎన్నిక
- చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రిగా పని చేశారు.(1990–91)
- రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (1993–98) కు అజ్మేర్ కిషన్‌ఘడ్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నిక.
- 2003లో బిజెపీలో చేరిక
- 2019–22 పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియామకం.

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్
- పదవీకాలంలో మరణించిన ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యసభలో నామినెటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం**

- పార్లమెంట్ ఉభయసభలో సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు.
- లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులున్నారు. పశ్చిమ బెంగాల్ లోని బసీర్ హాట్ సీటు ఖాళీగా ఉన్నది.
- రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**పార్లమెంట్ సభ్యుల వివరాలు**

లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 543. రాజ్యసభలో గరిష్టంగా 250 మంది సభ్యులు ఉంటారు, కానీ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. వీరిలో 233 మంది రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మరియు 12 మంది రాష్ట్రపతి నామినేట్ చేయబడతారు.

- లోక్‌సభలో గరిష్ట బలం– 550 (రాష్ట్రాల నుండి 530, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20)
- ఎన్నుకోబడిన సభ్యులు 543

**రాజ్యసభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 133, ఇండియా కూటమి 78, ఇతరులు 29, ఖాళీలు 5

**లోక్‌సభలో సభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 293, ఇండియా కూటమి 234, ఇతరులు 15, ఖాళీలు 1
- నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయ సభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. అంటే నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి ఎన్నిక లాంఛనమే.

అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ,
సూర్యాపేట (జిల్లా),
99487 50605



**శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డు**

ప్రతిష్టాత్మక శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డును 2025 సంవత్సరానికి ప్రముఖ కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జులై 22న దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఈ అవార్డును సాహిత్యరంగంలో విశేష సేవలు అందించిన కవులకు, రచయితలకు ప్రధానం చేస్తారు.

For Daily Current Affairs
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL

సూర్య
www.suryaa.com
బుధవారం | జులై 30 | 2025

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 21 - జులై 27**

- భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల బ్రిటన్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్‌తో లండన్‌లో జరిపిన చర్చల నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చోటుచేసుకున్నది. ఈ ఒప్పందంపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్, బ్రిటన్ వ్యాపార-వాణిజ్య శాఖ మంత్రి జోనాథన్ రెనాల్డ్స్ సంతకాలు చేశారు. యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి వైదొలగిన తర్వాత ఏ దేశంతోనైనా బ్రిటన్ చేసుకున్న ఒప్పందాల్లో ఇదే అతి పెద్దది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్-3తో కూడా భేటీ అయ్యారు.
- థాయ్‌లాండ్, కంబోడియా సరిహద్దులలో ఇరు దేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో 16 మంది మరణించారు. థాయ్‌ల్యాండ్, కంబోడియా సరిహద్దు వద్ద ఉన్న తా మోన్ థోమ్, తా క్రబే ఆలయాల వద్ద భీకర పోరాటం జరుగుతోంది. సరిహద్దుల్లో ఉన్న శివాలయాలపై థాయ్‌ల్యాండ్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలు బాంబు దాడి చేసినట్లు కంబోడియా రక్షణ శాఖ తెలిపింది.
- యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో ఆకలితో 100 మందికి పైగా ప్రజలు వీరిలో అధికంగా పిల్లలు మరణించినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ(యూఎన్ ఆర్‌డబ్ల్యూ) తెలిపింది.
- గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఇండియన్ టెకీలను తీసుకోవడం ఆపేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.
- వాతావరణ మార్పుల వల్ల పర్యావరణం దెబ్బ తినకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) స్పష్టం చేసింది.
- భారత్, పాకిస్తాన్ మధ్య మే నెలలో జరిగిన దాడుల సందర్భంగా 5 యుద్ధ విమానాలు కూలిపోయాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.
- మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకల్లో భారత్ ప్రధాని మోదీ పాల్గొన్నారు.

## రాష్ట్రీయం

**జులై 21 - జులై 27**

- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.
- డ్రోన్ ద్వారా ప్రిసిషెన్ గైడెడ్ మిస్సైల్‌ను డీఆర్డీవో ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లాలో ఉన్న నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్‌లో పరీక్షించింది.
- కాకతీయ సామ్రాజ్యాన్ని పాలించిన రుద్రమ దేవిని ప్రస్తావిస్తూ తమిళనాడులోని చిదంబరంలో గల నటరాజ ఆలయంలోఓ శిలాశాసనం వెలుగు చూసింది.
- ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని, 2026లో జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది.
- స్వదేశీ సెమీకండక్టర్ చిప్ అభివృద్ధి చేయడం ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ రికార్డు సృష్టించింది.
- రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ) యాప్‌ను ప్రవేశపెట్టింది






## జాతీయం

**జులై 21 - జులై 27**

- ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశానికి వరుసగా సుదీర్ఘ కాలం పనిచేసిన రెండో ప్రధానిగా రికార్డు సృష్టించారు. జులై 25 నాటికి మోదీ 4,078 రోజులు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. నిరంతరాయంగా దీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానిగా ఆయన రికార్డు సాధించారు. అంతకు ముందు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 4,077 రోజులు నిరంతరాయంగా పదవిలో ఉన్నారు. నిరంతరాయ పాలన రికార్డు మన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉంది. 1947 ఆగస్టు 15 నుంచి ఆయన మరణించే 1964 మే 27 వరకు 6,130 రోజుల పాటు నెహ్రూ నిరంతరాయంగా ప్రధాన మంత్రిగా ఉన్నారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా గుర్తింపు లభించింది.
- అంతరిక్షంలో ఉన్న ఉపగ్రహాల సంఖ్యను భారత్ రాబోయే రోజుల్లో మూడురెట్లు పెంచుతుందని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ తెలిపారు.
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఆగస్టు 13 నుంచి ఇది అమల్లోకి వస్తుంది.



- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు.
- వివాహేతర సంబంధాల్లో భారత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిందని గ్లోబల్ డేటింగ్ ప్లాట్‌ఫామ్ యాష్లే మాడిసన్ నివేదిక వెల్లడించింది.
- ఐఆర్‌డీఏఐ ఛైర్‌పర్సన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి, ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను నియమించారు.
- జస్టిస్ వర్మ కేసులో విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.
- శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ ర్యాంక్ మెరుగుపడింది. 59 దేశాలకు భారత పౌరులకు వీసా ఫ్రీ ఎంట్రీ లభిస్తోంది.
- భారత వైమానిక దళం(ఐఏఎఫ్) చరిత్రలో 62 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన ఫైటర్ జెట్ మిగ్-21 రిటైర్ కాబోతున్నది. మిగ్ స్థానంలో తేజస్ జెట్లు చేరనున్నాయి.
- యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్‌సీటీఈ తదితర సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ ఒక సరికొత్త ఏకీకృత ఉన్నత విద్యా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు.
- బీహార్ ఓటర్ జాబితా నుంచి 52 లక్షల మందికి పైగా పేర్లను తొలగించినట్లు ఎన్నికల కమిషన్ (ఈసీ) తెలిపింది.
- రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తమ నిర్ణయం చెప్పాలని కోర్టులు ఆదేశించవచ్చా? అన్న విషయంలో స్పష్టత ఇవ్వాలని సూచిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 'సుప్రీం'కోర్టు నోటీసులు జారీచేసింది.
- కేరళ మాజీ సీఎం, సీపీఎం సీనియర్ నేత వీఎస్ అచ్యుతానందన్(101) కన్నుమూశారు.
- కాలానుగుణంగా మారుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీలో 'రుద్ర'అనే శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. ఇందులో పదాతి దళం, యుద్ధ వాహనాలు, సాయుధ యూనిట్లు, డ్రోన్లు, ఫిరంగి దళం, ప్రత్యేక శిక్షణ పొందిన సైనికులు. విభిన్న రకమైన దళాలు ఒక గ్రూప్‌గా ఉంటాయి.
- భారతీయ సైనికుల కుటుంబాలకు న్యాయ వివాదాల్లో సాయం కోసం కేంద్రం కొత్తగా 'సల్వా వీర్ పరివార్ సహాయతా యోజన'ను తీసుకువచ్చింది

---

# విద్య, ఉద్యోగ సమాచారం




**నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్**

దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు నీట్ యూజీ 2025 కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్లను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) ప్రారంభించింది. నీట్ యూజీలో సాధించిన ర్యాంకుల ఆధారంగా ఆల్ ఇండియా, డీమ్డ్, సెంట్రల్, స్టేట్ కోటా సీట్లు ఈ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. తొలి రౌండ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఆల్ ఇండియా కోటా/డీమ్డ్/కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జులై 30వ తేదీ వరకు కొనసాగనుంది. నీట్ యూజీ 2025లో అర్హత సాధించిన విద్యార్థులు మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ అధికారిక వెబ్‌సైట్‌లో కౌన్సెలింగ్ కోసం రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఏడాది నీట్ యూజీ పరీక్షకు దేశ వ్యాప్తంగా మొత్తం 22.09 లక్షల మంది విద్యార్థులు హాజరు కాగా ఇందులో 12.36లక్షల మంది అర్హత సాధించారు. ఆల్ ఇండియా కౌన్సెలింగ్‌లో మొత్తం 1.3 లక్షల మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో సీట్లు దక్కించుకోవాలంటే తప్పనిసరిగా MCC వెబ్‌సైట్‌లో నీట్ యూజీ కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ చేసుకోవల్సి ఉంటుంది.

**తొలి విడత కౌన్సెలింగ్..**

తొలి విడత కౌన్సెలింగ్‌కు అభ్యర్థులు జులై 21 నుంచి జులై 28వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

- ఫీజు చెల్లింపులకు జులై 28 మధ్యాహ్నం 3గంటల వరకు అవకాశం ఉంటుంది.
- వెబ్ ఐచ్ఛికాలను ఎంపిక చేసుకొనేందుకు జులై 28వ తేదీ రాత్రి 11.55గంటల వరకు అవకాశం ఉంటుంది.
- ఛాయిస్ లాకింగ్ జులై 28న సాయంత్రం 4 గంటలకు మొదలై అదేరోజు రాత్రి 11.55 గంటలతో ముగుస్తుంది.



- సీట్ల కేటాయింపు ప్రక్రియ జులై 29న ప్రారంభమై జులై 30తో ముగుస్తుంది.
- తొలిరౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు జులై 31న విడుదల
- తొలి రౌండ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 1 నుంచి 6వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది.
- ఆగస్టు 7, 8 తేదీల్లో జాయిన్ అయిన అభ్యర్థుల డేటాను ఎంసీసీ వెరిఫికేషన్ చేస్తుంది.

**రెండో విడత కౌన్సెలింగ్..**

- ఆగస్టు 9 నుంచి 11 వరకు రెండో విడత రిజిస్ట్రేషన్లు
- ఆగస్టు 12 నుంచి 18 వరకు ఫీజు చెల్లింపులు
- ఆగస్టు 13 నుంచి 18 వరకు ఛాయిస్ ఫిల్లింగ్
- ఆగస్టు 21 సీట్ల కేటాయింపు ఫలితాలు
- ఆగస్టు 22 నుంచి 29 వరకు రిపోర్టింగ్
- ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రవేశాలు పొందిన విద్యార్థుల డేటా వెరిఫికేషన్

**మూడో రౌండ్ కౌన్సెలింగ్..**

- సెప్టెంబర్ 2న రిజిస్ట్రేషన్లు
- సెప్టెంబర్ 3 నుంచి 8 వరకు ఫీజు చెల్లింపులు
- సెప్టెంబర్ 4 నుంచి 8 వరకు ఛాయిస్ ఫిల్లింగ్
- సెప్టెంబర్ 11 సీట్ల కేటాయింపు ఫలితాలు
- సెప్టెంబర్ 12 నుంచి 18 వరకు రిపోర్టింగ్
- సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు విద్యార్థుల డేటా వెరిఫికేషన్

**తెలంగాణ CPGET -2025**

తెలంగాణ రాష్ట్రంలో పీజీ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పీజీ కాలేజీల్లో ఎంఏ, ఎంఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంకామ్ వంటి పలు కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో టీఎస్ సీపీజీఈటీ నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్ పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగెట్ 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు.

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 18వ తేదీ నుంచి జులై 17వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. టీజీ సీపీగెట్ 2025 పరీక్షను ఆగస్టు మొదటి వారంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈసారి పీజీ కోర్సులు, 5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ, పీజీ డిప్లొమా వంటి కోర్సుల్లో సీట్లను ఈ సీపీగెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నారు. నేషనల్ ఇంటిగ్రేషన్ కోటా కింద 20 శాతం ఈ పీజీ కోర్సుల్లో ఇతర రాష్ట్రాల విద్యార్థులు సీట్లు పొందొచ్చు.

**విద్యార్హతలు:**

పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డిగ్రీ కోర్సులో కనీసం 40 శాతం మార్కులు సాధించి ఉండాలి. బీఎడ్ లేదా బీపీఎడ్ కోర్సులకు డిగ్రీలో 55 శాతం మార్కులు.. ఇంటిగ్రేటెడ్ కోర్సులకు 10+2 లేదా ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి. ప్రవేశ పరీక్ష, రిజర్వేషన్ రూల్ ఆధారంగా ఆయా కోర్సుల్లో సీట్లు కేటాయిస్తారు. ఇక దరఖాస్తు ఫీజుగా ఒక సబ్జెక్టుకు ఓసీ, బీసీ విద్యార్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులు రూ.600 చెల్లించాలి. .అభ్యర్థులు పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.